TIMES OF VARTHA (13-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/13/2025 5:58 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ బుధవారం, 12 - ఫిబ్రవరి - 2025 సంపుటి : 16 సంచిక : 191 పేజీలు 08 వెల : 6/-




## హెూంగార్డులకు జీతాలేవి..

### రేవంత్ ప్రభుత్వంపై హరీష్‌రావు ఫైర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సామాజిక మాధ్యమం ఎక్స్‌లో హరీష్‌రావు షాకింగ్ కామెంట్స్ చేశారు. హెూంగార్డులకు జీతాలు చెల్లించక పోవడం పట్ల రేవంత్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా 16వేలకు పైగా ఉన్న హెూంగార్డులకు 12 రోజులు గడస్తున్నా జీతాలు చెల్లించకపోవడం సిగ్గుచేటన్నారు. చిన్న జీతాలపైనే ఆధారపడి జీవిస్తున్న హెూంగార్డులు చేతిలో చిల్లిగవ్వలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, రోజువారీ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన దుస్థితి నెలకొందని అన్నారు. ఈఎంఐలు చెల్లించకపోవడం వల్ల బ్యాంకు అధికారులు ఫోన్లు చేసి నిలదీస్తున్న పరిస్థితి ఉందని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి నెలా ఇదే తీరు కొనసాగుతున్నా పట్టించుకునే వారే లేకుండా పోయారని ధ్వజమెత్తారు. మాటలు కోటలు దాటితే, చేతలు గడప దాటని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీరికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. పథకాల్లో కోతలు, జీతాలు చెల్లించకుండా ఉద్యోగులకు వాతలు పెడుతున్నారని విమర్శించారు. ఇది ప్రజా పాలన కాదు, ప్రజా వ్యతిరేక పాలన అని ఆక్షేపించారు.

## నేడు పార్లమెంట్‌కు కొత్త ఐటి బిల్లు



న్యూఢిల్లీ: ప్రభుత్వం నేడు పార్లమెంటులో కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ కొత్త బిల్లు 622 పేజీలలో 536 విభాగాలు, 23 అధ్యాయాలు, 16 షెడ్యూళ్ల తో ఉంటుంది. ఆరు దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో వస్తోంది. కొత్త బిల్లులో 'అసెస్‌మెంట్ ఇయర్' అనే పదాన్ని తొలగించి, 'టాక్స్ ఇయర్'ను తీసుకొస్తున్నారు. 1961 నాటి పాత చట్టంలో 298 సెక్షన్లు ఉండగా, ఇ ప్పుడు అవి 536కి పెరిగాయి. షెడ్యూల్‌ల సంఖ్యను ప్రస్తుత 14 నుండి 16కి పెంచారు. కానీ అధ్యాయాల సంఖ్యను 23 వద్ద స్థిరంగా కొనసాగించారు. అయితే 622 పేజీలలో కొత్త బిల్లు మునుపటి కంటే మరిం త సంక్షిప్తంగా, స్పష్టంగా ఉంది. కొత్త చట్టంలో డిజిటల్ గవర్నెన్స్, ఆధునిక విధానాలను స్వీకరించారు. స్టాక్ మార్కెట్, ఉద్యోగుల స్టాక్ ఆప్షన్స్ (ఇఎస్‌ఒపిలు)పై పన్ను వ్యవస్థపై స్పష్టత ఉంటుంది.

మిగతా 7లో..

## స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




తెలంగాణలో ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం (3.50 కోట్ల మంది) మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం (16లక్షల మంది) వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు.

# చట్టబద్ధత కల్పిస్తాం..

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటివారంలో అసెంబ్లీలో బిల్లు
- కలిసొచ్చే పార్టీలతో సీఎం నేతృత్వంలో ఢిల్లీకి ప్రతినిధుల బృందం
- ప్రధానితో పాటు అన్ని పార్టీల నేతలనూ కలుస్తాం
- కులగణనకు మరో ఛాన్స్
- పార్లమెంట్‌లో ఓబీసీ రిజర్వేషన్ల బిల్లు కోసం ఒత్తిడి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామనీ, మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో ఓబీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణనలో వివరాలు నమోదు చేసుకోనివారు రాష్ట్రంలో మూడు శాతం ఉన్నారని చెప్పారు. వారికి ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మూడు పద్ధతుల్లో నమోదు చేయించుకునే అవకాశం కల్పిస్తున్నామని ప్రకటించారు. సీఎం నేతృత్వంలో కలిసొచ్చే పార్టీల నేతలతో ఢిల్లీకి ప్రతినిధుల బృందాన్ని తీసుకెళ్తామనీ, ప్రధానమంత్రి నరేంద్రమోడీతో పాటు అన్ని పార్టీల అగ్ర నేతలను కలిసి ఓబీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. పార్లమెంట్‌లో ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టేలా అన్ని పార్టీలపైనా ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి బీసీ రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నేతలు, సామాజికవేత్తలు, మేధావులు, ప్రజలంతా కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జనాభాలో ఓబీసీలు 56 శాతంగా ఉన్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, రాష్ట్ర ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి దశాబ్దాల కలను నిజం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కుల గణన విజయవంతమైతే దేశమంతటా అమలు చేయాల్సి వస్తుందని భయపడేవారే రీ సర్వే కోరుతున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా లక్ష మందికిపైగా సిబ్బందితో పూర్తిగా శాస్త్రీయంగా రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి సర్వే జరిగిందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఏయే సామాజిక తరగతుల జనాభా ఎంత ఉందో శాసనసభలో లెక్కలతో సహా సీఎం రేవంత్ రెడ్డి వివరించారనీ, చర్చ కూడా జరిగిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మార్చి మొదటి వారంలో అసెంబ్లీలో ఓబీసీల రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేస్తామని నొక్కిచెప్పారు. పార్లమెంట్‌లో కూడా ప్రవేశపెట్టి ఆమోదం పొందడానికి కావలసిన అన్ని ప్రయత్నాలు

మిగతా 7లో..



## ఏకగ్రీవమైన చోట నోటాకు నో

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో జరగ బోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవమైన చోట 'నోటా'తో ఎన్నిక నిర్వహించాలనే ప్రతిపా దన ఈసారి అమలులోకి రావడం లేదని తెలు స్తోంది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో నోటాను ఒ క కల్పిత అభ్యర్థిగా పెట్టాలని రాష్ట్ర ఎన్నికల సం ఘం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ అంశంపై బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వ హించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్, బిఆర్ ఎస్, బిజెపి, ఎంఐఎం, వామపక్షాలు, టిడిపి, జనసేన ప్రతినిధులు హాజరయ్యారు. ఈ తరహా విధానం ఇప్పటికే పలు రాష్ట్రాలు పాటిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోనూ ఈ విధానం అమలు చేయడంపై పార్టీల అభిప్రాయాలను ఎన్నికల సంఘం సేకరించింది. ఈ అంశంపై ప్రధాన పా ర్టీలు నోటాను అభ్యర్థిగా చేర్చాలని మద్దతు తెలు పగా, కొన్ని పార్టీలు వ్యతిరేకించాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవా న్ని అడ్డుకునేందుకు నోటాను కల్పిత అభ్యర్థిగా చేర్చడమే ఉత్తమం అని పార్టీలు తమ అభిప్రా యాన్ని తెలిపాయి. ఈ అంశం ఇంకా చర్చల ద శలోనే ఉండటంతో ఈ సారి ఎన్నికల్లో ఏకగ్రీవ మైన స్థానాల్లో నోటాతో ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాదనే అభిప్రా యాలు వ్యక్తమయ యాయి.

మిగతా 6లో..

## ఇంటి రుణం చెల్లింపులో రికవరీల గోల



6లో..

# పకడ్బందీగా పోల్ డాటా సిస్టం..

న్యూఢిల్లీ: లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ డేటా తారుమారు అయ్యిందంటూ కొద్దికాలంగా పలు విపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తోసిపుచ్చారు. పోలింగ్ డాటా వ్యవస్థ చాలా పకడ్బందీగా ఉందని, తప్పిదాలకు ఎలాంటి తావులేదని చెప్పారు. 'లోక్‌సభ 2024 అట్లాస్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజీవ్ కుమార్ బుధవారంనాడు మాట్లాడుతూ, పోలింగ్ బూత్ స్థాయి అధికారులతో సహా లక్షలాది మంది సిబ్బంది పోలింగ్ డాటాలో పాలుపంచుకుంటారని చెప్పారు. అందువల్ల పొరపాట్లకు ఆస్కారం ఉండదని వివరించారు. "ఈసీ నమ్మకమైన వ్యవస్థ. ఎలాంటి పొరపాటుకు ఆస్కారం ఉండదు. ఎవరైనా తప్పు చేసినా సిస్టమ్ దానిని ఒప్పుకోదు" అని రాజీవ్ కుమార్ తెలిపారు. ఓటర్ లిస్ట్ ఆరోపణలు, ఓటింగ్ ముగిసేనాటికి ఓటర్ టర్నౌట్‌పై విపక్షాలు ఇటీవల పలు ఆరోపణలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలు, ఎన్నికల ఫలితాలుకు సంబంధించి వివిధ కోణాల్లో సమగ్ర సమాచారం అట్లాస్-2024లో పొందుపరిచారు. 2024 పార్లమెంటరీ ఎన్నికలకు 7 దశల్లో పోలింగ్ జరుగగా, 44 రోజుల్లో పోలింగ్ పూర్తయింది. ఇందుకోసం10.5 లక్షల పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు.




### బీసీలకు రేవంత్‌రెడ్డి

# క్షమాపణ చెప్పాలి



- అసెంబ్లీలో తీర్మానం తప్పేనని అంగీకరించాలి
- కాంగ్రెసను బీసీలు నమ్మే పరిస్థితి లేదు: కేటీఆర్

రాష్ట్రంలోని బీసీల జనాభాను తగ్గించి ఆ వర్గం ప్రజలను మానసిక వేదనకు గురిచేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని బీసీలందరికీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. అసమగ్ర సర్వేపై బీఆర్ఎసతోపాటు.. బీసీ సంఘాలు ముక్తకంఠంతో అభ్యంతరం వ్యక్తం చేసినా వినకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తి లెక్కల ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం కూడా ముమ్మాటికీ తప్పేనని అంగీకరించాలన్నారు. కులగణన సర్వే తప్పుల తడక అని.. సర్వే పూర్తి చేస్తామని కాంగ్రెస్ సర్కారు ఎట్టకేలకు ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నామని బుధవారం ఎక్స్ వేదికగా

మిగతా 7లో..

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
13-02-2025



## జెసిఐ ఇందూర్ 2025 అధ్యక్షురాలుగా పెందోటి గౌతమి

- ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించిన జెసిఐ ఇండియా 12వ జోన్ అధ్యక్షుడు చతుర్వేది
- అట్టహాసంగా జెసిఐ ఇందూర్ కార్యవర్గ ప్రమాణ స్వీకారం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జేసీఐ ఇందూర్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం నిజామాబాద్ నగరంలోని సందీప్ గార్డెన్స్ లో అట్టహాసంగా జరిగింది. 2025 సంవత్సరానికి గానూ జేసీఐ ఇందూర్ నూతన అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పెందోటి గౌతమి ప్రమాణస్వీకారం చేశారు. జేసీఐ ఇందూర్ స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని రజతోత్సవ వేడుకల్లో భాగంగా సంస్థ పూర్వాధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి జేసిఐ ఇండియా 12వ జోన్ అధ్యక్షుడు వి. చతుర్వేది ముఖ్యాతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేసీఐ ఇందూర్ 25 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. జేసీఐని ముందుకు తీసుకెళ్తున్న పూర్వాధ్యక్షులను, సభ్యులను ఆయన అభినందించారు. జేసీఐ సేవలను మరింత విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎల్. వీర్ సింగ్, జేసీఐ ఇండియా నేషనల్ డైరెక్టర్ బి.కిరణ్ జోన్ వైస్ ప్రెసిడెంట్ ఎం. దిలీప్, జేసీఐ ఇందూర్ పూర్వాధ్యక్షులు జిల్కర్ విజయానంద్, వీరబ్రహ్మం, ఎం. శ్రీనివాస్, పద్మ శ్రీనివాస్, దండు గోవర్ధన్, కె. చంద్రశేఖర్, జుగల్ కిషోర్ సోని, పూర్ణచందర్, శ్రీహరి, యాదేష్, పి. చంద్రశేఖర్, మనోజ్ కుమార్, వెంకటరమణ గౌడ్, వి. శ్రీనివాస్ రెడ్డి, నయన్, గంగాదాస్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించాలి


- పిడిఎస్‌యు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ




తెలంగాణలో విద్యాశాఖ మంత్రి నియమించాలని పిడిఎస్ఈ డిమాండ్ చేస్తుంది. అదే విధంగా బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని,పెండింగ్ రియంబర్స్మెంట్, స్కాలర్షిప్లు విడుదల చేయాలని,పాఠశాల విద్యలో 5,8 తరగతులకు డిటెన్షన్ విధానం రద్దు చేయాలని, విశ్వ విద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడాలని, అమెరికాలో భారత పౌరులపై ట్రంప్ దుశ్చర్యలను ఖండించాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్.ఆర్.భవన్ కోటగల్లి ఆఫీసులో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. జాతీయ నాయకులు నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. అనిల్ మాట్లాడుతూ.., సంవత్సరం పూర్తి అయినా విద్యాశాఖ మంత్రి నియమించకపోవడం, స్వయానా ముఖ్యమంత్రి ఉండి కూడా ఏళ్లకు ఏళ్లుగా పేరుకు పోయిన పెండింగ్, రియాంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను బకాయిల విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి విద్యార్థులపై చిత్తశుద్ధి ఉంటే విద్యారంగ సమస్యల పరిష్కారాన్నించాలని డిమాండ్ చేశారు. రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యాభ్యాసం పూర్తయిన విద్యార్థులు సర్టిఫికెట్స్ తీసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తామని వాగ్దానం చేశారనీ తెలిపారు. కానీ పక్క రాష్ట్రంలో అమలవుతున్నా, రేవంత్ రెడ్డి కనీసం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు.నాతన జాతీయ విద్యా విధానంపై స్పష్టమైన వైఖరి తెలపడంలో విఫలం అవడం, కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో 5,8 తరగతులకు డిటెన్షన్ విధానం రద్దు పై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి వెల్లడించాలన్నారు. కేవలం ప్రచార ఆర్భాటలు, కమిటీల నియామకాలు, ప్రకటనలకు మాత్రమే పరిమితం అవుతూన్నారు, కానీ సమస్యల పరిష్కారంలో మీ చొరవ కనిపించడం లేదన్నారు.మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాబోయే బడ్జెట్ లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలాన్నారు. రాష్ట్రంలో,దేశంలో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తి దెబ్బతీసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్నాయన్నారు. భారత పౌరులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దుశ్చర్యలను ఖండించకుండా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనంగా ఉండడం దుర్మార్గమన్నారు.విశ్వగురువుగా చెప్పుకుంటున్న మోడీ తనదేశ పౌరులపై ఇతర దేశస్తులు ఈ విధంగా దుశ్చర్యలకు పాల్పడితే సవతి ప్రేమను చూపించడం బాధాకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాన విద్య కై, ప్రభుత్వ రంగ విద్యను బలోపేతం చేసే దిశగా ముందుకు వెళ్లాలని లేనిపక్షంలో విద్యార్థుల ఆగ్రహానికి రగురిగాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మమత నాగేష్,నసీర్, సృజన్, సునీల్, అరుణ్, రాజు పాల్గొన్నారు.

# కళాకారులను సత్కరించిన త్రిపుర గవర్నర్






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

నర్సింగ్ పల్లి లోని ఇందూరు తిరుమల గోవింద వనమాల క్షేత్రంలో మా పల్లె సంస్థ పక్షాన వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో జిల్లాకు చెందిన కళాకారులను త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అదే విధంగా ఇందూరు అన్నమయ్య నర్సింహారెడ్డి రచించిన పాటల సీడీ 'శ్రీనివాసం'ను కూడ ఆవిష్కరించారు. కవి,వ్యాఖ్యాత ఘనపురం దేవేందర్,ప్రసిద్ధ కూచిపూడి,ఆంధ్ర నాట్యం ఆచార్యులు జయలక్ష్మి, ప్రసిద్ధ గాయనీమని సంగీత గురువు స్వప్న, ప్రముఖ రంగస్థలం సినీ నటుడు రవి, ప్రముఖ గాయకుడు,సంగీత దర్శకుడు విజయ్ లను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా సంస్కృతి పరంగా భారతదేశం అత్యంత ధన వంతమైన దేశమన్నారు. అందుకు కవుల కళాకారుల పాత్ర అద్వితీయమని అభినందించారు. వెంకటేశ్వర స్వామి ఆలయ కార్యక్రమాలలో కళాకారుల సహకారం అభినంద నీయమని మా పల్లె ట్రస్ట్ దేవస్థానం ఆలయ ధర్మకర్త వి. నరసింహా రెడ్డి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నరాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కుబేర్ నందు పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే చెల్లించాలి

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి
- మొదటి ప్రాధాన్యతా ఓటుతో మరొకసారి ఎమ్మెల్సీగా గెలిపించండి



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఎర్రుపాలెం మండలం నందు విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ-కుబేర్ లో ఉన్న బిల్లులు చాలా కాలంగా పెండింగ్లో ఉన్నవి వాటిని వెంటనే ఉపాధ్యాయులకు చెల్లించాలని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ క్రమంలో వివిధ రకాలైన మెడికల్ బిల్లులు, పెన్షనర్ల బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, కేజీబీవి ఉపాధ్యాయుల సమ్మె కాలపు జీతం, కాలేజీలు సంబంధించిన వివిధ రకాలైన పెండింగ్ బిల్లులను సత్వరమే చెల్లించే లాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, గురుకుల పాఠశాలల టైమింగ్స్ ని వెంటనే మార్చాలని, కేర్ టేకర్స్ ని నియమించాలని 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయులను వారి స్థానిక ప్లేస్ కు పంపించాలని సర్వీస్ రూల్స్ ను రూపొందించి ఉపాధ్యాయులకు ఎంఈఓ డిప్యూటీ డిఇఓ లెక్చరర్ల గా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిచిన గత ఆరు సంవత్సరాల నుంచి ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకు కట్టుబడి శాసనమండలలో విద్యారంగపై అనేకసార్లు ప్రాతినిధ్యం చేస్తూ నిత్యం అన్ని మేనేజ్మెంట్ లో ఉన్న ఉపాధ్యాయ అధ్యాపక సమస్యల పట్ల నిరంతరం వారి మరి పోరాటాలకు బయట శాసనమండలిలోనూ మద్దతిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని నల్గొండ నుంచి హైదరాబాదు వరకు పాదయాత్రలను చేశాను ఆనాడు సమస్యలన్నిటిని శాసనమండలంలో ప్రస్తావించి కొన్నిటిని పరిష్కరించడం జరిగింది.నాకు వచ్చిన నిధులను ప్రభుత్వ విద్యాలయాలకు మాత్రమే కేటాయించానని అన్నారు ఈనెల 27వ తేదీన జరిగే శాసనమండలి ఎన్నికలలో ఉపాధ్యాయ, అధ్యాపకులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విజయ్, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు,రిటైర్డ్ పెన్షన్ సంఘ నాయకులు ఆంజనేయులు, మీరా ఖాన్ పాల్గొన్నారు.

## పేదలకు ఇండ్ల స్థలాలు పంచాలి



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలు ఇచ్చిన ఇళ్ల స్థలాలను సిపిఎం బృందం సందర్శించడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యులు మోతి రామ్ నాయక్, వెంకట్ గౌడ్, కొత్త నరసింహులు, మండల నాయకులు సరాబ్ కిషన్ రావు, మధు పత్తి విట్టల్ పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ 2008లో అప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జమానాలు 108 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగింది. లేఅవుట్ చేసి పంపిణీ చేయడం కూడా జరిగింది. కానీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో అక్కడ ఇల్లు కట్టి ఇవ్వడం జరగలేదు డబల్ బెడ్ రూమ్లు ఇస్తామని చెప్పి కట్టించలేదు. అర్హులైన వాళ్లందరూ వేయికళ్లతో ఎదురు చూస్తాన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రభుత్వ అధికారులు స్పందించి అర్హులైన పేద ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేసి ఇల్లు కట్టించాలని డిమాండ్ చేశారు.అక్కడ రోడ్డు వసతులు మంచినీళ్ల వసతులు విద్యుత్ వసతులు కల్పించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రతినిధులు పాల్గొని విజయ వంతం చేశారు ప్రభుత్వం స్పందించకపోతే మరో పోరాటం నిర్వహిస్తామన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని కరీంనగర్, నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలో బిజెపి కార్యాలయంలో పార్టీ నియోజక వర్గ నాయకుల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. గత ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు జీతాలు, పీఆర్సీ, డిఎలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా,వారి హక్కులను కాలరాశాయన్నారు. మోడల్ స్కూల్స్ టీచర్స్ కి హెల్త్ కార్డ్ ఇవ్వకుండా,పార్ట్ టైమ్ కాంట్రాక్టు టీచర్స్ కి ప్రతి నెల జీతాలు ఇవ్వకుండా,కేజీబీవీ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ మినిమమ్ టైమ్ స్కేల్ ఇవ్వకుండా, మోసం చేసిందన్నారు.ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం వల్లనే తెలంగాణలో అబివృద్ధి జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలలో కేంద్రం నుండి తొమ్మిది లక్షల కోట్లు మన తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం మోదీ ఖర్చు చేశారన్నారు. కేంద్రం నిధులతో 736 కేజీబీవీ స్కూల్స్, 44 కేంద్రీయ విద్యాలయాలు, 9 నవోదయ స్కూల్స్ ఏర్పాటు చేయబడినాయన్నారు. కొత్తగా మరో 7 నవోదయ విద్యాలయాలు కేటాయించి, వేలాది మంది టీచర్లకు ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. ఈ కార్యక్రమం లో బిజేపి రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డే మోహన్ రెడ్డి, నాయకులు సుధాకర్ చారి, రామచందర్, ఇంద్రకరణ్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్దుల శాఖా తరపున పోషణ్ అభియాన్ సపోషిత్ గ్రామ పంచాయతీ పై అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సపోషిత్ గ్రామ పంచాయతీలుగా ఎన్నికైన వాటిలో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతులు టాయ్ లెట్స్, మంచి నీటి సౌకర్యం, ఎలక్ట్రిసిటీ, పెరుగుదల పర్యవేక్షణ, పిల్లలలో లోప పోషణని తగ్గించడం మొదలైన ఇండికేటర్స్ ను రాష్ట్ర, కేంద్ర శాఖ టీమ్స్ సందర్శనకు వచ్చే వరకు అన్ని శాఖల సమన్వయంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజశ్రీ, సంక్షేమ అధికారిని రసూల్ బి, ఆరోగ్య శాఖా, గ్రామీనాభివృద్ధి శాఖా, పంచాయతీ రాజ్ శాఖా సిడిపివో లు, పోషణ్ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాన్సువాడలో ఏఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యుల సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ నాయకులు బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ ఆర్ఫౌండేషన్ నాయకులుకల్లూరి రాజారామ్ మాట్లాడుతూప్రస్తుతం4వతరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి ప్రవేశానికై టీజీ గురుకుల సెట్దరఖాస్తుచేసుకున్నవిద్యార్థులు కోసం మోడల్ టెస్ట్ ను ఆదివారం 16 తేదీన సాయి కీర్తి జూనియర్ కళాశాలలో ఉదయం10గంటలకు నిర్వహిస్తున్నామనిఅందుకుగాను టీజీ గురుకుల సెట్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మాత్రమే మోడల్ టెస్ట్ రాయడానికి అనుమతి ఉంటుందని,ఏ విద్యార్థులు అయితే శనివారం లోపు రిజిస్ట్రేషన్ చేసుకుంటారో వారికి మాత్రమే మాదిరి పరీక్ష రాయడానికి అనుమతి ఉంటుందని అన్నారు. మరిన్ని వివరాల కోసం 7386965601 కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్చేసుకోవాలన్నారు. ఏఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్, ఏ ఎస్ ఆర్ ఫౌండేషన్ నాయకులు కుమ్మరి సాయికుమార్, పర్వయ్య, తదితరులు, పాల్గొన్నారు.



since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం, 13-02-2025


## శిక్షణలో నేర్చుకున్న అంశాలను తప్పక ఆచరించాలి

### జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



స్థానిక సంస్థలు ఎన్నికలు రానున్న సందర్భంగా ఎన్నికల ప్రక్రియ, విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి అందిస్తున్న, నేర్చుకున్న అంశాలను, భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి తూచా తప్పకుండా ఆచరించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి స్టేజ్-1, 2 ఆర్ఓలు, స్టేజ్-1 ఏఆర్ఓ,మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి, హ్యాండ్ బుక్ నిర్వహణ,ఎన్నికల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ, రాబోవు సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపిటిసి, జెడ్పి టిసి స్థానిక సంస్థల ఎన్నికలలో విధులు కేటాయించ బడిన అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని,ఈ క్రమంలో అందిస్తున్న శిక్షణను ఏకాగ్రత్తతో నేర్చుకోవాలని, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటి నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి గడువు ముగిసేంత వరకు అధికారులు, సిబ్బందికి కేటాయించిన విధులను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నామినేషన్, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలో నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని, జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సర్పంచ్, ఎంపిటిసి స్థానాలకు గులాబి రంగు బ్యాలెట్ పేపర్, జెడ్పిటిసి, వార్డు సభ్యులకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో భాగంగా రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, జోనల్, ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్, సహాయకులు ఇతర సిబ్బందిని నియమించడం జరుగుతుందని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఫారాలు, కవర్లు, పోలింగ్ సామాగ్రి అవసరమైన మేరకు సమకూర్చడంతో పాటు అదనంగా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ తో వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కల్లుర్కి గ్రామంలో కుస్తీ పోటీలు..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మండలంలోని కల్లుర్కి గ్రామంలో బుధవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. శ్రీ వీరభద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జాతర నిర్వహించారు. రెండు రోజులపాటు జరిగిన వీరభద్ర స్వామి జాతర మహోత్సవంలో భాగంగా కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానికులే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ప్రాంతం నుంచి కుస్తీ వీరులు పాల్గొన్నారు. సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కుస్తీ పోటీలలో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వీరభద్ర స్వామి జాతర మహోత్సవము ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ ఇప్పించండి.. మహాప్రభో

### వికలాంగుల పించన్ కోసం పలుమార్లు దరఖాస్తు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్



యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పుట్టపాక గ్రామంలోని సాయిగున్ బాయ్ ప్రమాదంలో రెండు కాళ్ళు విరగడంతో 95% జీవిత కాలం శారీరక వికలాంగత్వం.. గతంలో కలెక్టర్ దృష్టికి వెళ్లిన రాని పింఛన్ మునుగోడు ఎంఎల్ఏ రాజగోపాల్ రెడ్డి ఆదుకోవాలి అని యాదిరెడ్డి కన్నీటి పర్యంతం ఓ పక్క రెండు కాళ్ళల్లో ఒక కాలు పూర్తిగా తీసేసి రెండో కాలు విరిగి మొత్తం నడవడానికి ఇబ్బంది..మరో పక్కా వృద్ధాప్యం ..దీంతో ఏ పనిచేసుకోలేని పరిస్థితి.స్వతహాగా ఏ కాయా కష్టం చేయలేక, కదల్లేక, మాట్లాడలేక రెండో మనిషి సాయముంటే తప్ప కదల్లేని దీనస్థితి. పింఛన్ ఎంతో అవసరం. నిత్యం మందులు, వ్యక్తిగత అవసరాలు తీర్చుకునేందుకు పైసలు కావాలి. జీవనానికి సైతం ఇబ్బంది పడుతున్న ఓ వృద్ధ వికలాంగుడు పింఛన్ కోసం ఎదురుచూస్తున్నాడు. పింఛన్ ఇప్పించండి మహాప్రభో అని వేడుకుంటున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక సాయిగోనిబావి గ్రామానికి చెందిన కొలను యాదిరెడ్డి తండ్రి చంద్రారెడ్డి ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరగడంతో ఒక కాలు పూర్తిగా తీసేయడంతో నడవడానికి ఇబ్బంది పడుతున్నాడు. ఎక్కువ సమయం నిలబడలేడు. అంతేకాకుండా ఏ పని చేసుకోలేని దుస్థితి.ఆయనకు గజం భూమి కూడా లేదు.యాదిరెడ్డి కి హైదరాబాద్ ఏరియా ఆసుపత్రి రంగారెడ్డి వనస్థలిపురం వారు 95%శాతం జీవిత కాలం శారీరక వికలాంగత్వం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం జారీ చేశారు. అయితే ఆ ధ్రువ పత్రం తో ప్రభుత్వం ఇచ్చే ఆసరా పించన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకున్నారు.కానీ ఫించన్ మాత్రం అందలేదు.అయితే ఇట్టి విషయం గతంలో జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో స్వయంగా కలెక్టర్ యాదిరెడ్డి కి ఫించన్ మంజూరు చేపిస్త మరియు నీకు వీల్ చైర్ అంద చేస్తాను అని చెప్పడం జరిగింది.కానీ నేటికీ ఫించన్ రాలేదు ఆయన మానవతా దృకృథంతో చెప్పిన మాట వీల్ చైర్ రాలేదు.ఇలా పలుమార్లు జరిగిందని వివరించారు. అధికారులకు తన సమస్యను ఎంత చెప్పినా పట్టించుకోవడం లేదని వికలాంగుల్ని గోస పెడితే ఏం న్యాయం. పింఛన్ రాక ఉప్పు, పప్పు కొనలేక పూట గడుస్తలేదు. రోగాలు వస్తె మందుబిల్లకు పైసల్లేవు అని వాపోయారు.పింఛన్ డబ్బులొస్తేనే కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పింఛన్ ఎప్పుడు పడుతుందోనన్న ఆశతో ఎదురు చూస్తున్న అని కన్నీటి పర్యంతమయ్యారు యాదిరెడ్డి..తనకు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నా బాధను అర్థం చేసుకోనీ తనకు పింఛన్ మంజూరు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని ధీనంగా వేడుకుంటున్నాడు ఆ వృద్ధ వికలాంగుడు.

## పిల్లలు, మహిళల సంక్షేమం కొరకు ప్రత్యేక చర్యలు

### మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



పిల్లలు, మహిళల సంక్షేమం కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ తెలిపారు.బుధవారం జిల్లా సంక్షేమశాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఫైనాన్స్ లిటరసీ కార్యక్రమ ప్రతినిధి లిప్సికతో కలిసి ఆమె హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళా సాధికారత హబ్ జెండర్ స్పెషలిస్ట్ విజయ మాట్లాడుతూ,పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు,చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాలిక రక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన భేటీ బచావో- భేటీ పడావో కార్యక్రమం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగు తుందని తెలిపారు.పిసిపిఎన్డిటి యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధారణ చట్టం), లింగ వివక్షత- లింగ సమానత్వం, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఆన్లైన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, సఖి సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 1930,డిజిటల్ ఎడ్యుకేషన్, పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ నెంబర్ 14567, పోక్సో యాక్ట్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, సుకన్య సమృద్ధి యోజన,మిషన్ వాత్సల్య కార్య క్రమాలు,చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి, మహిళా సాధికారత అంశాలపై వివరించారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## కుంభమేళాలో రెపరెపలాడిన గులాబీ జెండా




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ప్రయాగ్ రాజ్ లు జరుగుతున్న కుంభమేళాకు వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టిబిజికేఎస్)నాయకులు కుంభమేళాలో గులాబీ జెండాను రెపరెపలాడించి, పార్టీపై వారికున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టిబిజికేఎస్ ఏరియా కార్యదర్శి ఒడ్నాల రాజన్న, కాసీపేట 2గని నాయకులు సారంగపాణి లు మాట్లాడుతూ, రాష్ట్రంలో అతి త్వరలో ఉపఎన్నికలు వచ్చి, బిఆర్ఎస్ పార్టీ అఖండ మెజార్టీతో గెలిచి, మరల కేసిఆర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని భగవంతుని కోరుకున్నారు. కేసీఆర్ లేని లోటు ప్రజలు తెలిసిందని, మార్పు కోరుకొని బాధపడుతున్నామని ప్రజలే అంటున్నారన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తన ఏడాది పాలనలో ప్రజల నమ్మకాన్ని కోల్పోయారన్నారు. కేసీఆర్ కోసం రైతులు, కార్మికులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసీపేట గని పిట్ కార్యదర్శి బైరి శంకర్, నాయకులు పుప్పాల శ్రీనివాస్, శ్రీనివాస్, రాజేష్, హరీష్ లు పాల్గొన్నారు.

## బహుజన ముక్తి పార్టీ నేత వేణుగోపాల్ పై దాడిని ఖండిస్తున్నాం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షుడు, 2024లో ఎమ్మెల్యేగా, ఎంపీగా పోటీ చేసిన దళిత నాయకుడైన మొయ్య వేణుగోపాలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని మాల మహానాడు ఆఫ్ ఇండియా పట్టణ అధ్యక్షుడు మొయ్య రాంబాబు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోసం పోరాటం చేసే నాయకుడైన వేణు గోపాల్ ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని, దళితులకు అవసరమైన అంబేద్కర్ భవనాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించి, అంబేద్కర్ భవన నిర్మాణం స్థలం సేకరించినందుకు వేణుగోపాల్ పై భూ కబ్జాదారులు కక్షగట్టి, పట్టణంలోని కార్మెల్ పాఠశాల సమీపంలో మునీందర్ అనే వ్యక్తి అక్రమంగా దాడి చేసి, తీవ్రంగా గాయపరచాడని తెలిపారు. వేణు గోపాల్ ఎమ్మెల్యే కాలనీలో ఉన్న రెండెకరాల భూమి కలెక్టర్ కి దరఖాస్తు ఇవ్వగా, అంబేద్కర్ కమిటీ హాల్ మంజూరు చేశారన్నారు. అక్కడ ఉన్న కొంతమంది దుండగులు వేణుగోపాల్ పై కక్ష పెంచుకొని, గొడవలు చేయ సాగారని, ఈ విషయమై గతంలో పోలీస్ స్టేషన్లో కేసులు సైతం నమోదయ్యాయని తెలిపారు. అదేవిధంగా 1994, 1995 సంవత్సరంలో ఎమ్మెల్యే కాలనీలో అప్పుడున్న ఎమ్మెల్యే బోడ జనార్దన్ టిడిపి ప్రభుత్వ హయాంలో పేదవారికి ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టించి ఇవ్వడం జరిగిందని, కొంతమంది దళారులు అవన్నీ నేలమట్టం చేస్తూ, 150 గజాల స్థలాన్ని ఒక్కొక్కరిగా కొంతమందికి అమ్ముకొని, కొంత భూమిని కబ్జా చేసుకుని భవంతులు కట్టినారని ఆరోపించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి, 1994, 1995 సంవత్సరంలో అర్హుల జాబితా తీసి,ప్రజల కోసం పోరాటం చేస్తున్న మొయ్య వేణుగోపాల్ పై దాడి చేసిన వారిని, అదేవిధంగా పట్టణంలో ప్రభుత్వ భూములను కబ్జాలు చేస్తున్న వారిని వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దళిత రాజకీయ నాయకుడి పై అన్యాయంగా అక్రమంగా దాడి చేసి వారిని, అదేవిధంగా వారి వెనుక ఉండి నడిపిస్తున్న బీసీ నాయకుల పై సైతం పూర్తి విచారణ చేసి, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనకం రవీందర్, జిల్లా నాయకులు పాత వీరాస్వామి, గంధం పున్నం, మామిడి క్రాంతి, రవి వర్మ లు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ముస్లింలకు ప్రాతినిధ్యం కల్పించాలి

### ముస్లిం ఐక్య సంఘం సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు ముస్లిం జన సంఖ్య ఆధారంగా ముస్లిం లకు సరైన స్థానం కల్పించాలని ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ డిమాండ్ చేసారు. మధిర లో బుధవారం జరిగిన పత్రిక సమావేశం లో వారు మాట్లాడుతూ...అన్ని రాజకీయ పార్టీలు ముస్లిం లను కేవలం ఓటు బ్యాంకు లాగానే చూస్తున్నారని, ముస్లిం సోదర, సోదరీమణుల స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి జనసంఖ్య ప్రకారం న్యాయమైన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్ సాహెబ్, ప్రధాన కార్యదర్శి షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, కోశాధికారి షేక్ నాగుల్ మీరా సాహెబ్, సభ్యులు షేక్ మహబూబ్ సుభాని, షేక్ హైదర్ సాహెబ్, మధిర మండల కమిటీ అధ్యక్షులు షేక్ గాలిబ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ లైన్స్ క్లబ్ కు అవార్డుల పంట




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సేవా కార్యక్రమంలో ముందు ఉన్న బోధన్ లైన్స్ క్లబ్ కు అవార్డులు లభించాయి.బోధన్ పట్టణంలోని లయన్స్ భవన్ లో జరిగిన లయన్స్ రీజనల్ సమావేశంలో అవార్డులు ప్రకటించారు.అత్యధిక సేవ కార్యక్రమాలు చేపట్టిన లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ కు 18అవార్డులు లభించాయి. ఉత్తమ కార్య దర్శిగా ఉమేష్ షిండే, ఉత్తమ కోశాధికారిగా సురేందర్ చౌదరిలు అవార్డులు దక్కించు కున్నారు.అవార్డులు రావడం పట్ల పిఓజి లయన్ బస వేశ్వరరావు,లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ నరసింహారెడ్డి,ఫాస్ట్ గవర్నర్ లక్ష్మిలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్య ప్రతినిధులు బసవేశ్వర రావు,కొడాలి కిషోర్,ప్రతాప్ గుప్త,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పత్తి రైతుల కష్టాలు తొలగించాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి, చెన్నూరు, జైపూర్ మండలాల పత్తి రైతులు మిల్లుల దగ్గర పత్తి బండ్లతో పడిగాపులు కాస్తున్నారని, వారి సమస్యను, కష్టాలను తొలగించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, చెన్నూరు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ కోరారు. బుధవారం మిల్లుల దగ్గర పత్తి రైతులు పడిగాపులు కాస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఆయన మిల్లుల దగ్గర ఉన్న రైతులను కలుసుకొని, వారి సమస్యలు తెలుసుకొని, అనంతరం ఆయన నస్పూర్ లోని జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ ను కలిసి, వినతిపత్రం అందజేశారు, ఈ సందర్భంగా పత్తి రైతుల పడుతున్న అవస్థలను వారి దృష్టి తీసుకువెళ్లారు. స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ జిల్లా మార్కెటింగ్ ఎండి తో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తామని, రైతుల కష్టాలు తొలగిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మంత్రి రామయ్య, మండల ఇంచార్జ్ కాసెట్టి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఉత్సవాలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్1104 యూనియన్ ప్లాటినం జూబ్లీ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణం లోని ట్రాన్స్ కో కార్యాలయం వద్ద 1104 జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో కార్యాలయ సభ్యులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (13-02-2025)MADK_times of varha main (13-2).qxd 2/13/2025 5:58 AM Page 4

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-02-2025



# టిపిటిఎఫ్ అభ్యర్థి అశోక్ కుమార్ ను గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పని చేస్తా

**టిపిటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్ కుమార్**

**డబ్బుసంచులతో వస్తున్న వారిని నిలువరిద్దాం,**

**ప్రభుత్వ విద్య బలోపేతానికి కృషి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



టీచర్ ఉద్యోగంలో ప్రవేశించినప్పటి నుంచి రిటైర్డ్ అయ్యేంత వరకు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేశానని, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపిస్తే టీచర్ల గొంతుకగా పనిచేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలో వై. అశోక్ కుమార్ కు మద్దతిస్తున్న భాగస్వామ్య సంఘాల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు తమ స్వప్రయోజనాల కోసం డబ్బుసంచులతో వస్తున్నారని, వారిని నిలువరిద్దామన్నారు.ప్రభుత్వ విద్య బలోపేతానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కాలంలో మెదక్ జిల్లా జేఏసీ చైర్మన్ గా పనిచేశానని, తెలంగాణ జేఏసీతో కలిసి అనేక పోరాటాలు చేసి తెలంగాణ రావడానికి నా వంతు ఉద్యమం పాత్రను పోషించడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్య అందరికీ సమానమైన విద్య అందాలనే తాపత్రయంతో విద్యా పరిరక్షణ సమితి ప్రొఫెసర్ హారగోపాల్ ఆధ్వర్యంలో నడుస్తున్న దాంట్లో కూడా నేను భాగస్వామి అయినానన్నారు. సామాజిక సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న విద్యావంతుల వేదికలో కూడా రాష్ట్రస్థాయిలో పనిచేసిన నేపథ్యం అంతా కూడా విద్యారంగ ప్రయోజనాలు ఉపాధ్యాయుల, అధ్యాపకుల సంక్షేమము, సామాజిక సంక్షేమం అనేటువంటి నేపథ్యంలోనే పనిచేశారని ఆయన వివరించారు. నా జీవితమంతా కూడా మొత్తం విద్యారంగం చుస్తే పెన వేసుకున్న పరిస్థితి ఉన్నదన్నారు. తనను ఎమ్మెల్సీగా ఎంపిక చేసినట్లయితే అదే ఓరవడితోనే సభల్లో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయుల అధ్యాపకుల గొంతుకని అవుతానని అందరికీ హామీ ఇస్తున్న సందర్భంలో గతంలో మనం ఎంపిక చేసిన ఎమ్మెల్సీలు విద్యారంగ ఏజెంట్లను ఎమ్మెల్సీగా చట్టసభలలో వస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ముందుకు తెచ్చిన నూతన విద్యా విధానంలో ఒక ఇబ్బందికరమైన పరిస్థితి ఉందన్నారు. విద్య మొత్తం కేంద్ర ప్రభుత్వము అది కేంద్ర ప్రభుత్వ అధీనంలోకి వాళ్ల గుత్తాధిపత్యం లోకి పోయే ప్రమాదం ఉందన్నారు. దానివల్ల పేద ప్రజలకు మరింత నష్టం జరిగి ఈ ప్రాంతంలో ఉండేటువంటి భాషలో గాని ఈ ప్రాంతంలో ఉండే సిలబస్ గాని అందులో రాకుండా పోతున్న పరిస్థితిని కనుక విద్య ఉమ్మడి జాబితాలో ఉండాలంటే దాన్ని అమలు చేయకుండా ఈ ప్రభుత్వం పైన ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పాత్రను నేను శాసనమండలిలో ప్రభుత్వం పైన ఒత్తిడి చేసి అది ఆమాలు కాకుండా చూసే బాధ్యతలు తీసుకున్న, ఏమైనా ఉంటే వాటికి ఎదిగేలు మోడల్ స్కూల్ రెసిడెన్షియల్ స్కూల్ సపోర్ట్ చేయడానికి కూడా నేను సిద్ధంగా ఉన్నానన్నారు.దీనివల్ల పేద ప్రజలకు ఉన్నత విద్య నుంచి అందకుండా ఉందన్నారు.కనీసంగా ఈ ప్రభుత్వం 15% నిధులు కేటాయిస్తా అని చెప్పింది కానీ ఇప్పటికీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన దాంట్లో 7.4% మాత్రమే ఇచ్చేదన్నారు. ఇప్పుడు ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ ప్రభుత్వం వాగ్దానం చేసిన 15% నిధులు కేటాయించడానికి నిలబడతానని చెప్పి హామీఇస్తున్నాను. పేదలకు ప్రభుత్వ విద్య దూరమవుతున్న పట్టించుకునే వారు కరువయ్యారని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు అనిల్ కుమార్ ఆరోపించారు. ధన రాజకీయాలను ఓడించి ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకున్నట్లయితే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. గత 36 సంవత్సరాలుగా వై అశోక్ కుమార్ గారు పూర్తిగా ఉపాద్యాయ ఉద్యమంతో పాటు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిగా మీ ముందుకు వస్తున్నారన్నారు. ఉపాద్యాయ సంక్షేమం, ప్రభుత్వ విద్యా రంగ పటిష్టతకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థ పటిష్ఠతకు కృషి చేస్తాడు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల ఏజెంట్ కె. వేణుగోపాల్ మాట్లాడుతూ కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ గెలిచిన తర్వాత కూడా ఉపాధ్యాయుల పక్షాన్ని పోరాడుతాడు మిగతా వారిలాగా రాజకీయ పార్టీలు కండువాలు కప్పుకొను నేను హామీ ఇస్తున్నాను అని తెలియజేశారు.ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విషయంలో, టెట్ పరీక్ష విషయంలో ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు.టీపీజేఏసీ చైర్మన్ డాక్టర్ సూరి, జేఏసీ కన్వీనర్ భాస్కర్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెనిగళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శి పూదారి అరవింద్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు పోషన్న, నాయకులు సత్యనారాయణ, గోపి, నగేష్, అలీం, చంద్రశేఖర్ రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధత కల్పిస్తాం..

(మొదటి పేజీ తరువాయి)..

**కులగణనకు మరో ఛాన్స్**



16 నుంచి 28 వరకు మూడు పద్ధతుల్లో నమోదు.. ఇంటింటి సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారికోసం మరో అవకాశం ఇస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో మూడు శాతం కుటుంబాలు సర్వేలో పాల్గొనలేదన్నారు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటి వారు ఉద్దేశపూర్వకంగా సమాచారం ఇవ్వలేదని విమర్శించారు. అలాంటి వారందరి కోసం ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు సమగ్ర ఇంటింటి సర్వేలో వివరాల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని కోరితే అధికారులు ఫోన్ చేసిన వారి ఇంటికెళ్లి అన్ని వివరాలు నమోదు చేసుకుంటారన్నారు. మండల కార్యాలయాల్లోనూ ప్రజా పాలన అధికారులు ఈ పది రోజులు అందుబాటులో ఉంటారనీ, అక్కడ కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఆన్‌లైన్ ద్వారా కూడా కుటుంబ వివరాల నమోదుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

# జన్కంపేట్ సొసైటీలో రుణమాఫీ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జన్కంపేట్ సొసైటీలో గతంలో పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ రావడంతో వారికి కొత్త రుణాల చెక్కులను బుధవారం సోసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్ అందచేశారు.ఈ సందర్భంగా సోసైటీ ఛైర్మన్ మిద్దె నరేందర్ మాట్లాడుతూ... సొసైటీ నుండి తిరిగి 19మంది రైతులకు రూ. 68,8500లు, అలాగే 6మంది కొత్త రైతులకు రూ. 46,4500ల కొత్త రుణాల చెక్కులను రైతులకు పంపిణీ చేశామన్నారు.ఈ రుణాలను రైతులు వ్యవసాయ పంటలను మరింత అభివృద్ధి చేసుకొనుటకు ఉపయోగించుకోవాలన్నారు. మంచి లాభాలను గడించుకోవాలని ఈ సందర్భంగా ఛైర్మన్ రైతులకు సూచించారు.అదేవిధంగా తీసుకున్న పంట రుణాలకు రైతులు ప్రతి సంవత్సరం సమయానికి వడ్డీ చెల్లించి సొసైటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ రుణాలను మంజూరు చేసినటువంటి ఉమ్మడి నిజామాబాద్ డీసీసీబీ ఛైర్మన్ కుంట రమేష్ రెడ్డికి, అలాగే సీఈఓకి, నవీపేట్ బ్యాంక్ మనేజర్ లకు సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తో పాటు డైరెక్టర్లు, రైతులు,సీఈఓ ఆర్ గంగారెడ్డి,సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర సివిల్ సర్వీసెస్ హాకీ జట్లకు జిల్లా ఫిజికల్ డైరెక్టర్‌లకు నాయకత్వ బాధ్యతలు

**మహిళా జట్టుకు స్వప్న, పురుషుల జట్టుకు స్వామీ సారదులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



తెలంగాణ సివిల్ సర్వీసెస్ హాకీ జట్లకు జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ లకు నాయకత్వ బాధ్యతలు అప్పగించారు. ఇందులో భాగంగా జిల్లాకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ లు స్వామి కుమార్, స్వప్న ఈనెల 15 నుంచి 28 వరకు ఆంధ్రప్రదేశ్లోని కాకినాడలో జరగనున్న ఈ టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించడంతోపాటు నాయకత్వపు బాధ్యతలను తీసుకున్నారు. ఏడుగురు ఉపాధ్యాయులు పాల్గొనడం పట్ల జిల్లా విద్య శాఖ అధికారి పి. అశోక్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళా జట్టుకు సారధిగా డిచ్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న స్వప్న, పురుషుల జట్టు సారధిగా జాకోర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ పందిరి స్వామి కుమార్ ఇద్దరు జిల్లా వాసులు కావడం గర్వించదగ్గ విషయమని ప్రశంసించి ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ నాగమణి, డిసిఈబి సెక్రెటరీ సీతయ్య పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరమని ఆదర్శ రైతు పాపారావు అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జైతాపూర్ గ్రామ ఆదర్శ రైతు పాపారావు చేస్తున్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని సాలూర ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు సందర్శించారు.ఈ సందర్భంగా సాలూరా ఎంఈఓ రాజీ మంజూషా మాట్లాడుతూ... పీఎం శ్రీ గ్రీన్ స్కూల్ ఫీల్డ్ విజిట్లో భాగంగా పాపారావు సేంద్రియ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించామన్నారు. పాపారావు విద్యార్థులకు తన వ్యవసాయ క్షేత్రంలోని వ్యవసాయం గురించి సూచనలు,సలహాలు ఇచ్చారన్నారు.రసాయనిక ఎరువులు,పురుగు మందుల వల్ల నేల ఏలా సారాన్ని కోల్పోతుందనే విషయాలను తెలియచేశారన్నారు.నేలయ ఒక్క సారాన్ని పెంచడానికి గోకృపామృతం, జీవామృతం, పంచగవ్య వ్యవసాయ పద్దతులపై విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించారని చెప్పారు. ఆయన వ్యవసాయ క్షేత్రంలో గల దాదాపు 50రకాల మొక్కలను, వారి 20ఎకరాల వ్యవసాయ క్షేత్రాన్ని దర్శించి పంటలను పరిశీలించామన్నారు.మారుతున్న జీవనశైలికి ప్రకృతి వ్యవసాయమే ఆరోగ్యకరం అని ఆదర్శ రైతు పాపారావు విద్యార్థులకు తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సాలూరు మండల విద్యాశాఖ అధికారిణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజీ మంజూషా, ఉపాధ్యాయులు సంతోష్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, విజయలక్ష్మి, లక్ష్మి, విఠల్ కాంబ్లే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


# సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు చట్టభద్దత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ, బీ, సీ కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో మాదిగ ప్రజా ప్రతినిధులతో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ముందుకు రాకపోయినా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి వర్గీకరణ అంశంపై ఏక సభ్య కమిషన్ ఏర్పాటు చేసి, వర్గీకరణకు చట్టభద్దత కల్పించడానికి శాసన సభలో చర్చించి, షెడ్యూల్ కులాలకు ఏ.బీ.సీ కేటగిరీలలో రిజర్వేషన్లు అమలు చేయడానికి కార్యాచరణ ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కి మాదిగ, మాదిగ ఉప కులాల తరపున ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మందకృష్ణను కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను బుధవారం జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత మచ్చ దేవేందర్, వాట్ అమ్మ రాంబాబు, జై భీమ్ టీవీ సంస్థల చైర్మన్ బరిగెల శివ, తదితరులు, పాల్గొన్నారు.

# జేఈఈ పలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి

**తల్లిదండ్రులను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీకు చెందిన సకినాల ఆనంద్ - లావణ్య దంపతుల కుమారుడు అభినయ్ జేఈఈ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు (99.84) గాను , సంగమేశ్వర కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూనుస్ అధ్వర్యంలో ఆనంద్ - లావణ్య దంపతులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మతీన్ , వాసిఫ్ , ఇలియాజ్ , అఫ్రోజ్ , తయ్యబ్ , మధు , వాసిల్ , బబ్లు , ఇమ్రాన్ , అశ్వాక్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కొత్వాల్ తుకారాంకు అవార్డు ప్రధానం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రానికి చెందిన మాజీ ప్రొఫెసర్ డాక్టర్ కొత్వాల్ తుకారాం విద్యారంగంలో ఆయన చేసిన సేవలను గుర్తించి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ నేషనల్ అవార్డ్ 2025 ప్రదానం చేయడానికి ఎంపిక చేసినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగరంలో ఈనెల 16 ఆదివారం రోజున అవార్డు ప్రధానం చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు .ఆయనకు అవార్డు రావడం పట్ల బాన్సువాడ పట్టణ ప్రముఖులు, శ్రేయోభిలాషులు, శిష్యులు, తదితరులు, హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు.

**మోసకారి యలమంచిలి శ్రీనివాస్ రావు ఏర్పాటు చేసిన**

# సమావేశాన్ని ఖండించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిన్న మోస్రా మండల కేంద్రంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయానికి వ్యతిరేకంగా కొంతమంది అమాయక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను మభ్యపెట్టి మోస్రా మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లోమాయమాటలతో మోసకారి యలమంచిలి శ్రీనివాస్ రావు ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఖండించిన బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

# సాంకేతిక సమస్యతో పత్తి కొనుగోలు నిలిపివేత

**జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి షాబొద్దీన్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో ఫిబ్రవరి 10 నుండి ఆధార్ సర్వర్ డౌన్ ఉండటంతో సాంకేతిక సమస్య కారణంగా సిసిఐ వారిచే పత్తి కొనుగోలు నిలిపివేయడం జరిగిందని జిల్లా మార్కెటింగ్ అధికారి ఎండి షాబొద్దీన్ బుధవారం ప్రకటనలో తెలిపారు.సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేయు సమయంలో పత్తి రైతుకు ఆధార్ ప్రామాణికం కావడం లేదని, ఈ కారణంగా వ్యవసాయ మార్కెట్ యార్డు చెన్నూర్,బెల్లంపల్లి,లక్షెట్టిపేట లలో పత్తి కొనుగోళ్ళు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందన్నారు. ఆధార్ సర్వర్ పున:రుద్దరణ తరువాత పత్తి కొనుగోలు విషయాన్ని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తామని, రైతులు ఈ విషయాన్ని గమనించి, మార్కెట్ యార్డుకు పత్తిని తీసుకురావద్దని, వ్యవసాయ మార్కెట్ కమిటీకి సహకరించాలని కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## అంగరంగ వైభవంగా

# శ్రీలక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామ శివారులో గల ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలు గతవారం రోజులుగా అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య యజ్ఞ యాగాదులు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం లక్ష్మీ నరసింహస్వామి వారి మూర్తులను రథంపై ఉంచి రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా చేశారు. అనంతరం స్వామివారి పల్లకీ సేవహానిర్వహించారు. బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు భజన పోటీలు కొనసాగాయి. భజన పోటీల్లో గెలుపొందిన వారికి శాలువలతో సత్కరించి మెమోంటోలు అందజేశారు. రథోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం నుండి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోవెలసిన దుకాణ సముదాయాలు కొనుగోలుదారులతో కిక్కిరిసి పోయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బోధన్ ఫస్ట్ క్లాస్ జడ్జి సాయిశివ స్వామి వారి దర్శనానికి విచ్చేయగా ఆలయ సిబ్బంది సాధారంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మంద సంజీవ్, మాజీ ఉపసర్పంచ్ విజయ్, మాజీ సర్పంచ్ దశరథ్, ఆలయ మాజీ చైర్మన్ లు విజయ్ గౌడ్, శ్రీనివాస్, నాయకులు రాధకిషన్ గౌడ్, కిషోర్, శేఖర్ రాజు, గ్రామస్తులు, వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.





### నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు....

గతవారం రోజుల నుండి కొనసాగుతున్నహౌశ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటితో ముగియనున్నాయి. చివరి రోజు స్వామివారికి చక్ర స్నానం(చక్రతీర్థం) నిర్వహిస్తారు. ఈమేరకు కొనసాగే జాతరలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ సిబ్బంది తెలిపారు. సాయంత్రం కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.

## వ్యాయామ ఉపాధ్యాయ సంఘం

## క్యాలెండర్ ఆవిష్కరించిన చైర్మన్ సంజీవ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ముద్రించబడిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ( పేటా టిఎస్ ) చైర్మన్ ఈగ సంజీవరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో జిల్లా పేటా సంఘం అధ్యక్షుడు టీ. విద్యాసాగర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి చైర్మన్ ఈగ సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం చైర్మన్ సంజీవరెడ్డి మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులంతా సంఘటితమై ఐకమత్యంతో సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు. అదే విధంగా తమ తమ పాఠశాలల్లో విధి నిర్వహణలో భాగంగా విద్యార్థులను క్రీడల్లో రాణించేందుకు, వారి ఉజ్వల భవిష్యత్తు కోసం బంగారు బాట వేయాలని ఆయన ఆకాంక్షించారు. తన వంతు బాధ్యతగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షుడు జి. సురేందర్, కోశాధికారి ఎం. రాజేందర్, ఉపాధ్యక్షులు జైడి రాజేశ్వర్ ( రాజ్ కుమార్ ), పి. సుదర్శన్, కసిరెడ్డి సునీత, గట్టడి రాజేష్, బి. శ్యామ్, పి. నరేందర్, వి. అనురాధ, మహమ్మద్ అజ్మత్ ఖాన్, సంయుక్త కార్యదర్శులు కే. నరేంద్ర చారి, ఈ. భూపతి, జి. మధుసూదన్, ఆశాజ్యోతి, సభ్యులు సదమస్తుల రమణ, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర ఘాట్ వద్ద గల్లంతైన వ్యక్తి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



కందకుర్తి పుష్కరఘాట్ వద్ద ఓవ్యక్తి గల్లంతైన ఘటన బుధవారం చోటుచేసుకుంది. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం కందకుర్తి పుష్కర ఘాట్ వద్ద బుధవారం పౌర్ణమి సందర్భంగా స్నానం చేయడానికి కోటగిరికి చెందిన సాయి బాబా (32)అనే వ్యక్తి వచ్చారు. సాయిబాబా స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న పోలీ సులు సంఘటనా స్థలానికి చేరుకొని జాలార్లలతో వెతికిస్తున్నారు. ప్రస్తుతం సాయిబాబా ఆచూకి లభించలేదని పోలీసులు తెలిపారు.

# విజయవంతంగా కొనసాగుతున్న ఆపదమిత్ర వాలంటీర్ల శిక్షణ



### పర్యవేక్షించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



### సహాయక చర్యలు చేపట్టేందుకు అన్ని విధాలుగా సన్నద్ధం.. అదనపు కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

విపత్తులు సంభవించిన సమయాల్లో వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టేలా ఆపద మిత్ర వాలంటీర్లకు వివిధ అంశాలలో అందిస్తున్న శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. సుశిక్షితులైన ఎన్.డీ.ఆర్.ఎఫ్, అగ్నిమాపక, మత్స్య శాఖ అధికారులతో పాటు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనే అంశాలపై ఆపదమిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా వారు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొంటున్నారు. జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద రఘునాథ చెరువులో బుధవారం వరదలు, నీటి ప్రమాద ఘటనలు జరిగినప్పుడు చేపట్టాల్సిన సహాయక చర్యలపై ఆపదమిత్రలకు ప్రయోగాత్మక శిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శిక్షణా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రెస్క్యూ బోట్ ను ఎలా ఆపరేట్ చేయాలి, రెస్క్యూ రోప్, రెస్క్యూ ట్యూబ్, రెస్క్యూ గార్డ్, ఫ్లోటర్ తదితర వాటిని ఎలా వినియోగించాలి అనే అంశాలను హైదరాబాద్ లోని మణికొండకు చెందిన నోబుల్ లైఫ్ సేవింగ్ సొసైటీకి చెందిన మాస్టర్ ట్రైనర్ మహేష్, వినోద్, అనితా పటేల్ లు స్వయంగా చేసి చూపిస్తూ, ఆపదమిత్ర కార్యకర్తలతో చేయించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ.., ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో ఆపదమిత్ర కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టే విధంగా వారిని అన్ని విధాలుగా సన్నద్ధం చేయడం జరుగుతోందని అన్నారు. అగ్ని ప్రమాదాలు, భూకంపాలు, వరదలు, నీటి ప్రమాదాలు, భారీ జన సందోహం సమయాల్లో తొక్కిసలాట నివారణ, అత్యవసర పరిస్థితుల్లో అందించాల్సిన సేవలు తదితర అంశాలపై మూడు దశల్లో 22 రోజుల పాటు ఆపద మిత్రలకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు. శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి పది వేల రూపాయల విలువ చేసే విపత్తు సహాయ పరికరాలు అందించడంతో పాటు గుర్తింపు కార్డులు, బీమా సదుపాయాన్ని వర్తింపజేస్తామని అన్నారు. ఈ నెల 22వ తేదీ వరకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి టి. పరమేశ్వర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ. విక్రమ్, కలెక్టరేట్ లోని విపత్తుల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ రావు తదితరులు శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సదస్సు..

### పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని హైస్కూల్ ఉపాధ్యాయులకు మంగళవారం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించే విధానం పైన ట్రైనింగ్స్ బోనకల్ హై స్కూల్, జానకిపురం హై స్కూల్, కలకోట హై స్కూల్ నందు ఏర్పాటు చేయనైనది. ఈ శిక్షణలో ముఖ్య అధితిగా మండల విద్యాశాఖధికారి దామాల పుల్లయ్య పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులందరు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని విద్యార్థులకు సమర్ధవంతంగా నాణ్యమైన విద్యను అదించాలని తెలిపారు. 10 వ తరగతి లో ప్రతి పాఠశాలలో 100% ఫలితాలు సాధించాలని కోరారు. ఉపాధ్యాయులకు విద్యార్థులను ఉత్తేజ పరచడంతో పాటు మోటివేషన్ తోపాజిటివ్ దృక్పధంతో ఫలితాలు సాధించాలని కోరారు. వీరితోమూడు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐఎఫ్ పి ట్రైనింగ్ ఆర్ పి ఎస్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి

### ప్రముఖ వైద్యులు డాక్టర్ వినయ్ ధన్వాల్





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

చదువుతోపాటు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ వినయ్ ధన్వాల్ పిలుపునిచ్చారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ ) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా నిర్వహించిన ఖేలో భారత్ బహుమతుల ప్రధానోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ మాట్లాడుతు కళాశాల విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా శారీరక, మానసిన దృఢత్వం కోసం విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందించే విదంగా ఖేలో భారత్ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం కోసం ఎంతో మంది ప్రాణత్యాగం చేస్తే స్వాతంత్రం వచ్చాక జాతీయవాదం కోసం ఈ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఘనత ఏబీవీపీకి దక్కుతుందన్నారు. మహనీయులను నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆనాడు కాశ్మీర్ లోని లాల్ చౌక్ లో త్రివర్ణ పథకానికి అవమానం జరిగితే దేశ నలు మూలల నుండి లక్షలాది ఏబీవీపీ కార్యకర్తలు ప్రాణాలకు తెగించి జాతీయ పథకాన్ని ఎగురావేసిన సంఘటనను గుర్తు చేసారు. జాతీయవాద సిద్ధాంతం కోసం నరహంతక నక్సలైట్ల చేతిలో చనిపోయిన వారిలో మెట్ పల్లి మధుసూదన్ అన్న, జగిత్యాల రామ్ అన్న, గోపన్న, జితేందర్ రెడ్డి లాంటి వీరులు ఎందరో భారత మాత ఒడిలో ఒరిగారని అన్నారు. ప్రపంచ దేశాలకు జ్ఞాన బిక్ష పెట్టిన భారత్, సకల వజ్ర వైడుర్యాలు, ఖనిజా సంపద కలిగిన భారత్ దేశ పునర్ వైభవన్నీ తిరిగి తీసుకురావాలనే సంకల్పంతో వ్యక్తి నిర్మాణం, జాతీయ పునర్నిర్మాణం లక్ష్యంగా ఏబీవీపీ సంఘ్ పనిచేస్తుందన్నారు. అనంతరం వివిధ కళాశాల నుంచి ఖేలో భారత్ లో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి లావణ్ జీ, ఇందూర్ ప్రముఖ్ రెంజర్ల నరేష్, విభాగ్ సంఘటన మంత్రి రాజ్ సాగర్, విభాగ్ కన్వీనర్ శశి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో నీడనిచ్చే చెట్టును నరికేశారు..



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చెట్లను సంరక్షించాలని ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమానికి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. కానీ బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం కొన్ని సంవత్సరాలుగా ఆసుపత్రికి వచ్చే వారికి నీడనిస్తున్న చెట్టును సోమవారం నరికివేశారు. ఇంత జరుగుతుంటే ఆసుపత్రి సూపరిండెంట్, ఆర్ ఎమ్ ఓ ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెట్లు నరకడం నిషేధిత చట్టం అమల్లో ఉన్నప్పటికీ చెట్లు నరికిన వారిపట్ల సంబంధిత శాఖల అధికారులు ఏమాత్రం కన్నెత్తి చూడడం లేదని, చెట్ల సంరక్షణ పట్ల చొరవ చూపడం లేదని ప్రజల్లో విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. చెట్లను నరకకుండా నిషేధిత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖల అధికారులను కోరుతున్నారు.

## ప్రతిభ పోటీలో సత్తా చాటిన పాఠశాల విద్యార్థులు



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మంగళవారం మండల పరిధిలోని బోనకల్ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల నందు పరీక్ష సీతారత్నం మండల స్థాయి ప్రతిభ పరీక్ష పోటీ ప్రధానోపాధ్యాయులు గోపీచంద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది తెలుగు ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు పరీక్ష నిర్వహించారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పరీక్షలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిరునోముల విద్యార్థి కె వెంకట శివతేజ ప్రథమ స్థానం రెండవ స్థానం జడ్పీహెచ్ఎస్ రావినూతల విద్యార్థిని జి శ్రీవల్లి, మూడవ స్థానం జడ్పీహెచ్ఎస్ బోనకల్ విద్యార్థిని జి మనస్విని ఎంపికైనారు వీరికి బోనకల్ జిల్లా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతి ప్రధానం చేశారు పాల్గొన్న అందరికీ కూడా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది జిల్లా స్థాయి పోటీ పరీక్షలు ఈనెల 16వ తేదీన పాత డీఈఓ ఆఫీస్ ఖమ్మం నందు నిర్వహించబడుతుంది, అని తెలిపారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రతి ఉద్యోగి అంకిత భావంతో పనిచేయాలి

- కార్మిక సంక్షేమానికి వెనకాడేది లేదు.. ఫ్రీ మాస్టర్లు చెల్లవు
- సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్
- బెల్లంపల్లి రీజియన్ లో పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి :-



సింగరేణిలో పనిచేసే ప్రతి ఉద్యోగి సింగరేణి పరిరక్షణ కొరకు అంకితభావంతో సక్రమంగా విధులు నిర్వహించాలని సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ సూచించారు. బుధవారం ఆయన బెల్లంపల్లి రీజియన్ లోని శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలోని పలు గనులలో ఆయన సింగరేణి నూతన ఆపరేషన్స్ డైరెక్టర్ ఎల్వి సూర్యనారాయణ, నూతన ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ (పి అండ్ పి) డైరెక్టర్ కే వెంకటేశ్వర్లు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిని సందర్శించిన ఆయన కార్మికులతో కలిసి అల్పాహారం చేసి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 5, మందమర్రి ఏరియాలోని కేకే 5 గనులను సందర్శించారు. పర్యటనలో భాగంగా ఆయన అండర్ గ్రౌండ్ లోని పని ప్రదేశాలను సైతం సందర్శించి, కార్మిక సమస్యలు అడిగి తెలుసుకుని, పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా మందమర్రి ఏరియాలోని కేకే 5 గని పై నూతన డైరెక్టర్లు, ఏరియా జిఎం జి దేవేందర్ లతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికుల సమస్యలు ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే రీజియన్ లో పర్యటించడం జరిగిందని తెలిపారు. సింగరేణి అభివృద్ధికి రక్షణ, ఉత్పత్తి రెండు కళ్ళ లాంటివని తెలిపారు. వేసవిలో పెరగనున్న విద్యుత్ డిమాండ్ దృష్ట్యా ప్రతి ఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం సింగరేణి నూతన గనులు రావాల్సిన ఆవశ్యకత కలదని తెలిపారు. సింగరేణి, దాని ప్రభావిత ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కలగాలంటే, సింగరేణి ఉత్పత్తి పెరగడంతో పాటు ఉద్యోగులు నాణ్యత, రక్షణ పాటించాలని, సంక్షేమాన్ని పెంపొదించుకోవాలన్నారు. గతంలో ఉన్న పని విధానాలు సింగరేణిలో ప్రస్తుతం లేవని, అధునాతన సాంకేతికతతో రక్షణ కూడిన అధిక ఉత్పత్తికి యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. పాత తరం కార్మికులు ఎంతో శ్రమకోర్చి, కష్టపడి పనిచేసే వారని, యువ కార్మికులు వారిని ఆదర్శంగా తీసుకొని, విధులు నిర్వహించాలని సూచించారు. కొంతమంది యువ కార్మికులు తమ పద్ధతి మార్చుకొని, సింగరేణి ఉత్పత్తిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రతి ఒక్క ఉద్యోగి తమ పని సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అంకితభావంతో పనిచేసే సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సింగరేణిలో ఫ్రీ మాస్టర్ల విధానం చెల్లదని, దీనిపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. ఫ్రీ మాస్టర్లు పడేవారి వివరాలు యాజమాన్యానికి తెలపాలన్నారు. అదేవిధంగా కార్మిక సంక్షేమంలో సైతం సింగరేణి యాజమాన్యం వెనకాడడం లేదన్నారు. కార్మికుల సౌకర్యార్థం గోదావరిఖనిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తో పాటు నస్పూర్ సింగరేణి పాఠశాలలో సిబిఈఎస్ సిలబస్, నూతన క్వార్టర్ల నిర్మాణం తదితర కార్యక్రమాలను యాజమాన్యం నిర్వహిస్తుందని వివరించారు. కార్మికులు ఇంకేమన్నా సమస్యలు ఉంటే యాజమాన్యం దృష్టికి తీసుకువస్తే, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిలో భాగస్వామ్యం సింగరేణి అభివృద్ధి పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా ఏరియాల ఉన్నత అధికారులు, కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## పాఠశాలలో డిజిటల్ బోర్డును తప్పక వినియోగించాలి

డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించవచ్చు..
డిఇఓ విజయకుమారి..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐఎఫ్ పి ట్రైనింగ్ కి మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు పాఠశాలలో ఐఎఫ్పిలను సమర్ధవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల అభ్యాసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో ప్రతి రోజూ లాగిన్ అయి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

## ఘనంగా జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ నాయకులు, అభిమానులు..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి కాలనీ 5వ ఫేస్ లో గల జనసేన పార్టీ ఆఫీస్ వద్ద జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పుట్టినరోజు వేడు కల సంధర్భంగ కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ప్రేమ కుమార్ ని జన సైనికులు, వీర మహిళలు , మిత్రులు ,శ్రేయోభిలాషులు , వివిధ రాజకీయ పార్టీ నాయకులు , కాలనీవాసులు , వెల్ఫేర్ అసోసియేషన్ వారు శాలువాలు, పూలమాలలు వేసి పూల బొకేలు ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ తనను ఫోను ద్వారా ,ప్రత్యక్షంగా , పరోక్షకంగా , వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

## భరత్ నగర్ శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహా పడిపూజ

ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ప్రత్యేక పూజలు : చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్, పంతులు ఆంజనేయ చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికే రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన చోట నోటాకు నో

(మొదటి పేజీ తరువాయి)..

ఈ సమావేశంలో నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. ఏకగ్రీవమైన చోట ఎన్నిక నిర్వహిం చడం ఖర్చుతో కూడిన అంశం అని అభిప్రాయ పడింది. ఒకరి కంటే ఎ క్కువ అభ్యర్థులు పోటీ లో ఉంటే నోటాతో ఎన్నిక నిర్వహించాలని సూ చించింది. ఈ అంశంపై బిఆర్ఎస్ స్పందిస్తూ ఏకగ్రీవ ఎన్నిక కోసం బెదిరింపులు, బలప్రదర్శ న చేసే అవకాశం ఉందని, నోటాను అభ్యర్థిగా పరిగణించడాన్ని సమర్థించింది. ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి నిర్ణయానికి అధికారం లేదని పంచాయతీ ఎన్నికల నిర్ణయం ప్రభుత్వమే తీసు కోవాలని ఎస్ఇసి పేర్కొంది.

# కార్మికులకు అండగా రవిసింగ్..

రెడీమిక్స్ లారీ డ్రైవర్ లకి రావలసిన వేతనం ఇప్పించిన.
బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



పటాన్ చెరువు నియోజకవర్గంలోని ఇండస్ట్రీ ఏరియా "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీ" డ్రైవర్ లుగ ఇద్దరు బీహార్ కు సంబంధించిన ఒకరు ఉదయ్, మరొకరు ఆసీస్, డ్రైవర్ లు గత కొన్ని సంవత్సరాలుగా పని చేయడం జరుగుతుంది. ఏమి కారణం లేకున్నా కానీ వేతనం ఇవ్వకుండా, డ్రైవర్ లనీ డ్యూటీలో నుంచి తీసివేయడం జరిగింది. రెడీమిక్స్ డ్రైవర్ లకి గత 2023 సంవత్సరం లో మొత్తం మూడు నెలల, వేత్తనం ఇద్దరు డ్రైవర్ కార్మికులకు మొత్తం రెండు లక్షల రూపాయలు, రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ డ్రైవర్ లని నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, రెడీమిక్స్ డ్రైవర్ లకి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని గురించి తెలుసుకొని రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ లకి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవిసింగ్ హుటాహుటిన, "ధనలక్ష్మి ట్రాన్స్ పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్", రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి ఇద్దరు కార్మిక డ్రైవర్ లకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, డ్రైవర్ లకి మొత్తం, మూడు నెలలు వేతనం రెండు లక్షల, రూపాయలు ఇప్పించడం జరిగింది... డ్రైవర్ లు ఇద్దరు ఉదయ్, ఆసిస్, మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు...

# ఇంటి రుణం చెల్లింపులో రికవరీల గోల

- గుర్తింపు సంఘం హామీ 20 లక్షలు అమలయ్యేది ఎప్పుడు..?
- రిటైర్డ్ కార్మికులకు హెచ్బిఎల్ఆర్ఎస్ వడ్డీ చెల్లింపులో నిర్లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సింగరేణి కార్మికులకు ఇల్లు కట్టుకుంటే 10 లక్షల రూపాయల ఇంటి రుణం ఇస్తామని శ్రీరాంపూర్ బహిరంగ సభలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడం జరిగింది. ఆ విధంగా 10లక్షల రూపాయలు ఇంటి రుణం కార్మికులు తీసుకుంటే, దానికి వడ్డీ చెల్లించేలా యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ తర్వాత యాజమాన్యం ఈ ఉత్తర్వులలో పొందుపరిచిన ఆంక్షలను సవరించుకుంటూ, సరళీతరం చేసుకుంటూ, వచ్చింది. కార్మికుడు బ్యాంకు ద్వారా 10 లక్షల రూపాయలు ఇంటి రుణం(హౌసింగ్ లోన్) తీసుకుంటే 15 సంవత్సరాల కాలపరిమితి వరకు యాజమాన్యం 8.3 శాతం వడ్డీ వరకు చెల్లించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం కార్మికుడు బ్యాంక్కు ఎంత వడ్డీ చెల్లించిన యాజమాన్యం అత్యధికంగా రూ.50,099లు లోపు మాత్రమే ప్రతి సంవత్సరం యాజమాన్యం చెల్లిస్తుంది.

### కమిటీ ఆమోదించిన తర్వాత మాత్రమే వర్తింపు

కార్మికుడు తీసుకున్న ఇంటి రుణంకు సంబంధించిన పత్రాలను ఆయా ఏరియాలో ఏరియా పర్సనల్, ఫైనాన్స్, ఆడిట్ అధికారులు ఒక కమిటిగా ఉంటూ, కార్మికుడు బ్యాంకులో రుణం తీసుకోవాలంటే బ్యాంకు అధికారులు ఆ యొక్క ఇంటి స్థలానికి సంబంధించిన పహాని, నకల్, ఇంటి అనుమతులు, లీగల్ అడ్వైజర్ వంటి పత్రాలను సరిచూసుకొని, ఇంటి రుణాన్ని మంజూరు చేస్తారు. ఆ తర్వాత కార్మికులు దానిని యాజమాన్యానికి సమర్పించిన తర్వాత పై ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఆడిట్ నిర్వహిస్తారు. కార్మికుడు తీసుకున్న రుణం, ఎన్ని సంవత్సరాలు, ఇల్లు ఎవరి పేరుపై ఉన్నది, రుణానికి వడ్డీ పొందేందుకు తగిన ధ్రువీకరణ పత్రాలు జత చేశారా, లేదా అనే వాటిన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించి, కార్మికున్ని రుణానికి అర్హులుగా గుర్తిస్తూ, దృవీకరణ పత్రం అందజేస్తారు. అనంతరం ప్రతి సంవత్సరం కార్మికుడు బ్యాంకు ద్వారా తాను ఆ సంవత్సరం చెల్లించిన వడ్డీకి సంబందించిన పత్రాలను సమర్పిస్తే, యాజమాన్యం మళ్ళీ ఆడిట్ నిర్వహించి, నిర్ణయించిన 8.3 శాతం లోపు కార్మికుల ఖాతాల్లో జమ చేస్తారు. అది సైతం నిర్ణీత సమయం అంటూ లేకపోవడంతో కార్మికులు ఈ విషయంలోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### రికవరీలతో అయోమయంలో కార్మికులు

గత సంవత్సరం గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాత ఏఐటీయూసీ నాయకులు యాజమాన్యంతో మాట్లాడి, కార్మి కుడు తక్కువ వడ్డీ చెల్లించిన 8.3శాతం వడ్డీ చెల్లించేలా ఉత్తర్వులు ఇప్పించామని తక్కువ వడ్డీ చెల్లించిన కార్మికులకు లబ్ధి జరుగుతుందని గుర్తింపు సంఘం నాయకులు పత్రికా ప్రకటనలతో తెలియజేయడం జరిగింది. కానీ తీరా గత నెలలో శ్రీరాంపూర్ ఏరియాలో కొందరి కార్మికులకు ఇంటి రుణం వడ్డీ రికవరీ కావడంతో గుర్తింపు సంఘంపై రికవరీ ఐన కార్మికులు గుర్రుగా ఉన్నారు. పనిచేస్తున్న కార్మికులకు రికవరీ చేసినట్లు రిటైర్డ్ అయిన కార్మికులకు ఏ విధంగా రికవరీ చేస్తారని కార్మికులు యాజమాన్యాన్ని ప్రశ్నిస్తున్నారు. ఎప్పుడైనా ఉత్తర్వులు ఇచ్చినప్పుడు భవిష్యత్తు కోసమే ఇస్తారు, కానీ పాత వాటిని ఇప్పుడు ఏ విధంగా రికవరీ చేస్తారని, గత సంవత్సరం అడిట్లో అడ్డురాని నిబంధనలు సంస్థకు అనుగుణంగా మార్చుకొని ఇప్పుడు రికవరీ చేయడం ఏమిటని, గుర్తింపు సంఘం ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. అసలు యాజమాన్యం కార్మికులు ఎంత వడ్డీ చెల్లిస్తే అంతే వడ్డీ చెల్లించేలా యాజమాన్యం ఉత్తర్వులు సవరించాలని గుర్తింపు సంఘం అడగాలి కానీ ఒక్కోసారి ఒక్కో తీరు ఉత్తర్వులు ఇవ్వడం దానిని అధికారులు పూర్తిగా కంపెనీకి అనుగుణంగా చూసుకుని కార్మికులకు కోతలు పెట్టడం ఏమిటని కార్మికులు గుసగుసలాడుతున్నారు.

### ఎన్నికల్లో 20 లక్షలు ఇప్పిస్తామన్న గుర్తింపు సంఘం

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ ఇంటి రుణం పది లక్షల కాకుండా 20 లక్షల రూపాయలకు పెంచుతామని హామీ ఇచ్చి, ఏడాది గడిచిన ఇప్పటికి హామీ అమలు కాలేదు. ఎన్నికల్లో గెలిచి సంవత్సరం దాటిపోయిన గుర్తింపు పత్రం ఆలస్యంగా తీసుకోవడం డైరెక్టర్ (పా) వద్ద కేవలం ఒక్కసారి మాత్రమే స్ట్రక్చరల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆ సమావేశంలోను ఈ విషయం చర్చించకపోవడంతో కార్మికులు గుర్రుగా ఉన్నారు. గుర్తింపు పత్రం ఇచ్చినప్పటి నుండి ఆరు నెలలు కావడంతో ఇంకా ఒకటిన్నర సంవత్సర కాలంలో ఇంటి రుణం 20 లక్షల రూపాయలు ఎప్పుడు ఇప్పిస్తారని కార్మికులు ఆశగా ఎదురు చూస్తున్నారు. 20 లక్షల వడ్డీ రుణమే కాకుండా సొంత ఇంటి కలను నెరవేర్చుతారా లేదా అని రిటైర్డ్ అవుతున్న కార్మికులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

- మంద నరసింహారావు
- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



కోల్ ఇండియా మాదిరి ఇంటి రుణం తీసుకోవడానికి 30 లక్షలు యాజమాన్యమే ఇవ్వాలి, అదేవిధంగా ఇప్పటి వరకు ఇంటి రుణం తీసుకున్న కార్మికులకు ఎంత వడ్డీ చెల్లించారో అంతే వడ్డీ చెల్లించేలా యాజమాన్యం శాశ్వత ఉత్తర్వులను ఇవ్వాలని, రిటైర్డ్ అయిన కార్మికులకు పెండింగ్ లో ఉన్న హెచ్బిఎల్ఆర్ఎస్ వడ్డీని వెంటనే చెల్లించాలి, మిగిలిన ఏరియాలో రికవరీలు చేయకుండా మరియు రికవరీ అయిన కార్మికులకు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బాధ్యతగా తిరిగి చెల్లించాలని సిఐటియు గా డిమాండ్ చేస్తున్నాం.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
13-02-2025


# స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ సిద్ధం కావాలి

- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఉత్సాహంగా పని చేయాలి
- కాంగ్రెస్ విజయానికి యూత్ శక్తివంచన లేకుండా కృషి చేయాలి
- యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు యూత్ కాంగ్రెస్ సిద్ధం కావాలని యూత్ కాంగ్రెస్ మరిపెడ మండల అధ్యక్షుడు బానోత్ నరేష్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడొచ్చిన యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా సిద్ధంగా ఉండి సత్తా చాటాలన్నారు. గ్రామ గ్రామాలలో యూత్ కాంగ్రెస్ ఎంతో ఉత్సాహంగా పని చేయాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యూత్ కాంగ్రెస్ ఎంతో కృషి చేసిందని, అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి యూత్ కాంగ్రెస్ నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేసి సత్తా చూపాలన్నారు. ప్రజా సంక్షేమం,అభ్యున్నతి కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతులకు రూ.500 బోనస్, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,తదితర పథకాలను గడపగడపకు తీసుకెళ్లి వివరించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ గెలుపుకు నాంది పలుకుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే ప్రతి ఒక్కరు విజయం సాధించేందుకు యూత్ కాంగ్రెస్ సైనికుల్లా శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నాయకులు ముందుండి ఉత్సాహంగా పని చేయాలని ఆయన కోరారు.

## పౌల్ట్రీ ఫార్మ్ యజమానులకు కీలక సూచనలు

### చేసిన తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో మంగళవారం మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్ తో కలిసి మండల పరిధిలోని గార్లపాడు రావినూతల, గ్రామంలో ఉన్న పౌల్ట్రీ ఫార్మ్ ను సందర్శించారు. బర్డ్ ఫ్లూ వ్యాపిస్తున్న నేపథ్యంలో పౌల్ట్రీ ఫార్మ్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న కోళ్లు కాకుండా చిన్న కోడి పిల్లలను తీసుకొని రావద్దని, తెలిపారు. అధికారులు జారీ చేసే నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని యజమానికి తెలిపారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్

### అక్రమంగా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవు : తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్




ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను బుధవారం సీజ్ చేసి పోలీస్ స్టేషనకు తరలించినట్లు తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీపురం గుట్ట నుంచి జేసీబీతో అక్రమంగా మట్టి తరలిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గుగులోతు లక్ష్మణ్, రెవిన్యూ సిబ్బందితో కలిసి ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్లను విచారణ జరపగా వాటికి ట్రాక్టర్లకు సంబంధించిన పత్రాలు,మైనింగ్ అనుమతులు లేవని తేలడంతో పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ మాట్లాడుతూ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి రవాణా చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## బీసీలకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)..



ఆయన పేర్కొన్నారు. రెండోసారి సర్వేనైనా సమగ్రంగా చేయడంతో పాటు.. బీసీలకు చట్టబద్ధంగా 42% రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. తూతూమంత్రంగా తీర్మానం చేసి.. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకొందామంటే మాత్రం బీఆర్ఎస్ తోపాటు.. బీసీ సంఘాలు ఎట్టిపరిస్థితుల్లోనూ అంగికరించే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నిలబెట్టుకునే వరకూ కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోని బీసీలెవరూ నమ్మే పరిస్థితిలో లేదనే విషయాన్ని సీఎం గుర్తుపెట్టుకుంటే మంచిదని అన్నారు.

## నేడు పార్లమెంట్‌కు కొత్త ఐటి బిల్లు

(మొదటి పేజీ తరువాయి)..



గతంలో ఆదాయపు పన్ను శాఖ ఏదైనా పన్ను పథకం, విధానపరమైన విషయాలు, అనుమతి నియమాలకు పార్లమెంటు ఆమోదం పొందాల్సి ఉండేది. ఇప్పుడు, కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి)కి కొత్త పథకాలను స్వతంత్రంగా అమలు చేసే అధికారం ఇచ్చారు ఇది కొత్త పన్ను నియమాలను అమలు చేయడానికి పట్టే సమయాన్ని తగ్గిస్తుంది. పన్ను పరిపాలనను మరింత సమర్థవంతం చేస్తుంది.

# జాతి పునఃర్నిర్మాణంకు కృషి చేసే వారే ఉపాధ్యాయులు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




దేశభవిష్యత్తుకు విద్యార్థులను ఉన్నత ఆదర్శవంతులుగా తీర్చిదిద్ది జాతి పునర్నిర్మాణానికి కృషి చేసే వారే ఉపాధ్యాయులు అని జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు రజితయాదవ్ అన్నారు. బుధవారం ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాలలో విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ అంబిరు రాజేంద్ర ప్రసాద్ రావు రచించిన మై ఫుట్ ప్రింట్స్ పుస్తకా విష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలో ఎలా రూపుదిద్దుకుంటుందో పుస్తకంలో చక్కగా వివరించారన్నారు. ఉపాధ్యాయుడి దినచర్య, విద్యార్థి భవిష్యత్తుకు ఎలా దోహదపడుతుందో ఇందులో వివరించాలన్నారు.ఉపాధ్యాయుల క్రమశిక్షణ,అంకితభావం దీనికి తోడు విద్యార్థులు అంకితభావం దేశ పురోభివృద్ధికి దోహదపడ తాయన్నారు.పాఠశాల ప్రిన్సిపల్ గంగాశంకర్ మాట్లాడుతూ... విశ్రాంత ప్రధాన ఆచార్యులు తాను పనిచేసే పదవి విరమణ పొందిన చోట తాను రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించడం పాఠశాలకు గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ, విశ్రాంత ప్రధాన ఆచార్యులు షికారి కిషన్, రవీందర్, శ్యామల నగేష్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినికి సింహవాహిని ఫౌండేషన్ ఆర్థిక సాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజికవర్గం లో ఆర్థిక ఇబ్బందుల వల్ల స్కూల్ ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్న విద్యార్థి తండ్రికి రూ.12000 ల నగదు సాయం అందజేసిన సింహవాహిని ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. కాగా, ఆర్థిక ఇబ్బందులలో ఉన్న యోగ్యత గల విద్యార్థులకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం అంటూ ఫౌండేషన్ ప్రెసిడెంట్ వంశీ రెడ్డి తెలిపారు.

## పివిఆర్ ఐనాక్స్ మల్టీప్లెక్స్‌లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

### సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని నెక్సస్ మాల్ లో పివిఆర్ ఐనాక్స్ డ్యూటీ మేనేజర్ మహేందర్ కి తెలంగాణ సినిమా థియేటర్ ఎంప్లాయిస్ యూనియన్ తరపునుంచి సమస్యల పరిష్కారానికి మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆయన మాట్లాడుతూ పి వి ఆర్ ఐనాక్స్ సినిమా మల్టీప్లెక్స్ లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చాలా సమస్యలు యూనియన్ దృష్టికి వచ్చాయని ముఖ్యంగా మహిళలకు పొజిషన్ ఇవ్వడంలో వ్యత్యాసాలు వారి ఇష్ట రీతిన వ్యవహరిస్తున్నారని యూనియన్‌కి దృష్టికి రావడం జరిగింది. ముఖ్యంగా అతి తక్కువగా మాన్ పవర్ మైంటైన్ చేస్తూ ఉన్న ఎంప్లాయిస్ మీద పని ఒత్తిడికి గురి చేస్తున్నారని కావున ఐనాక్స్, మల్టీ ప్లెక్స్ యాజమాన్యం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యేక పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి సిఐటియు యూనియన్ నాయకులు శంకర్ మల్లేష్, తెలంగాణ సినిమా థియేటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి అధ్యక్షుడు ఎన్ మారన్న రాష్ట్ర కార్యదర్శి అరుణ్ శ్రీనివాస్ రెడ్డి, సతీష్ అశోక్, నరసింహ రాజు, చలం, నాగరాజు, భరత్, శశిధర్ రెడ్డి, మురళి, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉన్నత విద్య అందించడమే లక్ష్యం..

### విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, పెన్స్, ఎగ్జామ్ పాడ్స్, పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యములో కూకట్ పల్లి జెడ్ పి హెచ్ఎస్ స్కూల్లో విద్యార్థులకు జామెంట్రీ బాక్స్, పెన్స్, ఎగ్జామ్ పాడ్స్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు విద్యార్థులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కు ఉన్నత విద్య అందించడమే లక్ష్యం గా అన్ని వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే కృష్ణా రావు అన్నారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, శ్యామలరాజు, సుధీర్, రాము కృష్ణంరాజు, సంతోష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 20న చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

### సీపీఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్




టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ చంద్ర పుల్లా రెడ్డి విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని ఫిబ్రవరి 20న చలో హైదరాబాదులో వేలాది మందితో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం సీపీఐ (ఎం-ఎల్ )న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ ప్రజా సమస్యల ఎజెండానే ప్రజా పాలన అని తెలంగాణ లో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి నేడు తెలంగాణలో ప్రజల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న చందంగా మారాయన్నారు. ఎన్నికల ఎత్తుగాడలలో భాగంగానే నేడు ఇందిరమ్మ ఇల్లు అని స్వయం ఉపాధి అని గ్రామ సభలలో తీర్మాణాలు ప్రవేశపెట్టడమే కాకుండా కమిటీలా ద్వారా నోర్లు మూసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అర్హులైన పేదలను గుర్తించి ఇల్లులేని నిజమైన వ్యక్తులను గుర్తించి వారికీ కేటాయించాలి తప్ప అనర్హులకు కాదు అని ముఖ్యంగా అధికార పార్టీ వారికీ ఎక్కువ అవకాశాలు కల్పించకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను కొంత మేరకే కాకుండా ఏడవ గ్యారంటీని కూడా తక్షణమే అమలు చేయాలనీ వారు అన్నారు, అభివృద్ధికి నోచుకోని అనేక గ్రామాలను అభివృద్ధి చెందాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి తప్ప ఎన్నికల ఎత్తుగాడగా గ్రామసభల ద్వారా తీర్మాలనాలు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ను నమ్మే పరిస్థితిలో లేరని తగిన గుణపాఠం రానున్న ఎన్నికలలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షకార్యదర్శిలు పోటు లక్ష్మయ్య, బొడ్డు శంకర్, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, సహాయ కార్యదర్శి వి.నర్సింహారావు, అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి,పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్, బిఓసి జిల్లా కార్యదర్శి దేసోజు మధు, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999